శరవేగంగా వంతెన నిర్మాణం

- పోచంపాడ్, సోన్‌పేట్ గ్రామాల మధ్యగల కాకతీయ కాలువపై..
- నెలాఖరుకు పూర్తయ్యే అవకాశం


వేగంగా సాగుతున్న వంతెన నిర్మాణ పనులు

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్ వద్ద పోచంపాడ్, సోన్‌పేట్ గ్రామాల మధ్య కాకతీయ కాలువపై నూతన టెక్నాలజీతో వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం పనులు వేగంగా సాగుతుండటంతోపాటు తుది దశకు చేరుకున్నాయి. పనులను పూర్తి చేయుటకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనులు ప్రారంభించారు. గతేడాది వంతెన నిర్మాణానికి నిధులు మంజూరైన కాంట్రాక్టర్ ఎవరు ముందుకు రాలేదు. ఫలితంగా మళ్లీ నిధులను పెంచి పనులకు టెండర్ పిలిచారు. రూ.1.38 కోట్ల నిధులతో పనులు ప్రారంభించారు. మార్చి నెలాఖరున శంకు స్థాపన చేసి మే మొదటి వారంలో పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకు 80శాతం వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలుపుతున్నారు. వంతెనపై మొత్తం ఆరు స్లాబ్‌లు వేయాల్సి ఉండగా 5పూర్తయ్యాయి. ఒక భాగం మాత్రమే ఉంది. పక్కన రక్షణ గోడలు నిర్మించాల్సి ఉంది. ఈ వంతెన నిర్మాణం పనులు కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగిన నూతన టెక్నాలజీతో పనులు చేపట్టవచ్చని పనులు శంకుస్థాపన చేసిన రోజు మంత్రి ప్రకటించారు. ప్రస్తుతం అదేవిధంగా పనుల సాగుతున్నాయి. కాకతీయ కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న పనులు మాత్రం ఆగడం లేదు. గత పది హేను రోజుల క్రితం భారీ వర్షాలు కురవడం వల్ల పనులు నిలచి పోయాయి. మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. ఈ నెలఖారు వరకు వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ప్రాజెక్ట్ ఈఈ చక్రపాణి తెలిపారు. పనులు తుదిదశకు చేరుకోవడంపై పోచంపాడ్, సోన్‌పేట్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల ప్రజలకు ఇరుకు వంతెన కష్టాలు తీరుతాయి.

క్లుప్తంగా

రైతులను ఆదుకోవాలి



మాక్లూర్: భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన, సంఘ సభ్యులతో కలిసి మంగళవారం తహసీల్దార్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు సాయిలు, కిషన్, శంకర్‌లు ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



బోధన్: డివిజన్‌లో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్‌బీ, ఎస్ఎఫ్ఐ. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో మంగళవారం వారు విద్యారంగ సమస్యలను చర్చించేందుకు సమావేశమయ్యారు. ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షుడు నాగరాజును వామపక్ష విద్యార్థి సంఘాల డివిజన్ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. నాయకులు నాగరాజు, సాయికుమార్, కిరణ్, మోసిన్, అంజలి, చందు, శ్రీను, రాజన్న, రాము పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే లక్ష్యం



బోధన్: బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా తమ పార్టీ ముందుకెళ్తోందని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గైని గంగాధర్, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగాడే పాండు అన్నారు. పట్టణంలో మంగళవారం వారు బైక్‌ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పార్టీ అధినేత ప్రవీణ్ కుమార్ అత్యున్నత హోదా కలిగిన ఉద్యోగాన్ని వదిలి రెండేళ్ల క్రితం పార్టీలో చేరారని తెలిపారు. నాయకులు శ్రీనివాస్, రాంచందర్ పాల్గొన్నారు.

'ముగిసిన తొలిమెట్టు శిక్షణ'



బోధన్: పట్టణంలోని రాకాసీపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు కోసం చేపట్టిన తొలివిడత తొలిమెట్టు శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ఈసందర్భంగా ఎంఈవో నాగ్‌నాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాల పెంపుదల, సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

బీటీ రోడ్లకు నిధుల మంజూరు

బోధన్: రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధిశాఖ ద్వారా రెంజల్, నవీపేట మండలాల్లో బీటీ రోడ్ల కోసం రూ. 6కోట్ల 90లక్షల నిధులు మంజూరయ్యాయని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కేసీఆర్, పీఆర్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరు చేయించానని వెల్లడించారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం



రెంజల్(బోధన్): బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలా రాణీ, వీరన్నగుట్ట తండా సర్పంచ్ గణేష్‌నాయక్ అన్నారు. మండలంలోని వీరన్నగుట్టతండాతో పాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఆయా చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలను నిర్వహించారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని బీసీ బాలుర (ఇంటర్) వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం నాయకులు మొగులాజీ, కార్యకర్తలు ప్రశాంత్, అరవింద్, సుభాష్‌లు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ


సమావేశంలో మాట్లాడుతున్న మారచంద్రమోహన్

ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి మారచంద్రమోహన్ అన్నారు. పట్టణంలోని మున్నూర్‌కాపు సంఘంలో మంగళవారం ఆర్మూర్ పట్టణ, మండల స్థాయి పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఆర్మూర్ నియోజకవర్గం కంచకోట అన్నారు. బీజేపీ ఎన్నికలు వస్తున్నాయంటే మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇక్కడ కుస్తీ, హైదరాబాద్‌లో దోస్తీ చేస్తు కాంగ్రెస్‌ను గెలవకుండా ఒక్కటయ్యారన్నారు. రానున్న ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగురవేదామన్నారు. నాయకులు సాయిబాబాగౌడ్, వెంకటేష్, బాబా ఖాన్, గంగాధర్ గౌడ్, జీవన్, వెంకట్రాంరెడ్డి, మీర్ మాజీద్, రాజేశ్వర్, ముక్కెర విజయ్, భూమేశ్వర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల రిలే దీక్షలు



బోధన్: బకాయి వేతనాలు ఇప్పించి, తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్డీఎస్ఎల్ (నిజాం దక్కన్ షుగర్స్‌లిమిటెడ్) కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం కొనసాగాయి. ఫ్యాక్టరీ మూసివేత వల్ల ఉపాధి కోల్పోయి తమ బతుకులు ఆగమయ్యాయని ఫ్యాక్టరీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షలో పలువురు కార్మికులు కూర్చోగా, కాంగ్రెస్, బీజేపీ నాయకులు సంఘీబావం తెలిపారు.

పద్మశాలి యుద్ధభేరి వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


బోధన్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పద్మశాలీలు

బోధన్/బోధన్‌టౌన్(బోధన్)/కమ్మర్‌పల్లి: జగిత్యాల జిల్లా కోరుట్లలో ఈనెల 13న నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి కార్యక్రమ వాల్‌పోస్టర్లను మంగళవారం బోధన్‌లో సంఘ నాయకులు ఆవిష్కరించారు. సంఘం జిల్లా ప్రతినిధులు లక్ష్మీనారాయణ, లోల శంకర్, గంగుల లక్ష్మణ్, మేక సంతోష్, లోకం శ్రీనివాస్, గంగుల దేవిదాస్, రవీందర్, గజం అనంత స్వామి, సురేష్, మున్సిపల్ కౌన్సిలర్ వినోద్, ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే కమ్మర్‌పల్లిలో మండల సంఘ అధ్యక్షుడు చింత తిరుపతి రెడ్డి, సంఘ ప్రతినిధులు కార్యక్రమ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రాజుల కృష్ణమురళి, భూమేశ్వర్, ధరణి కుమార్, అరవింద్, మురళి, చింత శ్రీనివాస్, పోతు లింగమూర్తి, అరవింద్, కుందారపు శ్రావణ్, చింతకింది రవి పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలి



రెంజల్(బోధన్): రెంజల్ గ్రామ శివారులో ఉన్న లింకు రోడ్ల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు భూమయ్య అన్నారు. రెంజల్‌లో 42రోజులుగా నిర్వహిస్తున్న రైతులు రిలే దీక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి, మద్దతు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు చుక్కరాజుగౌడ్, బుజ్జి(హన్మాండ్లు). కటికెల శ్రీనివాస్, దేశ్‌పేట్ పోశెట్టి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి


అలూర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

పెర్కిట్(ఆర్మూర్)/కమ్మర్‌పల్లి/మాక్లూర్ : రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అలూర్, కమ్మర్‌పల్లి, మాక్లూర్ మండలాల్లో మంగళవారం పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పశువైద్య సిబ్బంది పశువులకు టీకాలు వేశారు.

భీమ్‌గల్‌కు రూ.10 కోట్ల నిధులు



భీమ్‌గల్: భీమ్‌గల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు, ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవితల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తం

ఎస్సై ఉద్యోగానికి ఎంపిక

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన గడ్డం రమ్య ఎస్సై ఉద్యోగానికి ఎంపికైంది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రుద్రూర్: మండలంలోని రాయకూర్ గ్రామానికి చెందిన రవీందర్ కుమార్ మూడో ప్రయత్నంలో ఎస్సై ఉద్యోగం సాధించాడు. మంగళవారం ఆయనను పలువురు సన్మానించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



మాక్లూర్: మండలంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, లబ్ధిదారులకు అందజేశారు. వైస్ ఎంపీపీ సుక్కి సుజాత, సర్పంచ్ అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని చేనేత కార్మికులను చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పద్మశాలి సంఘ సభ్యులు సన్మానించారు. సంఘ సభ్యులు మోహన్ దాస్, రుద్ర రాజేశ్వర్, అందె నాగేశ్వర్ రావు, పొన్న శంకర్‌లు పాల్గొన్నారు.

రైతు బీమా ప్రొసీడింగ్‌లు పంపిణీ



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు ఆకుల ఉపెంద్ర, మచ్చర్ల ముత్తెమ్మలు మృతిచెందడంతో వారికి రైతు బీమా ప్రొసిడింగ్‌లను మంగళవారం వైస్ ఎంపీపీ ఆకుల చిన్నరాజన్న, వ్యవసాయ అధికారి రాజు కుమార్ అందజేశారు. సర్పంచ్ రాజేశ్వర్, ఉప సర్పంచ్ మోహన్ పాల్గొన్నారు.

జీజీ నడ్కుడ పంచాయతీ కార్యదర్శిగా వనజ

దొంకేశ్వర్(ఆర్మూర్): మండల పరిధిలోని జీజీ నడ్కుడ పంచాయతీ కార్యదర్శిగా వనజ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్ బద్దం మధులిక శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా అబాకస్ డే

నందిపేట్/ఆర్మూర్‌టౌన్: నందిపేట్‌లోని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో, ఆర్మూర్‌లోని లోటస్, జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో మంగళవారం అబాకస్ డే ఘనంగా నిర్వహించారు. అబాకస్ అనునది ఖచ్చితంగా అంకగణిత సమస్యలను చేసే సాధనమని ఉపాధ్యాయులు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నందిపేట్: మండలంలోని బజార్ కొత్తూరు గ్రామానికి చెందిన ఉప్పరి దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. బాధిత కుటుంబానికి మంగళవారం రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

కంటి వ్యాధులపై అవగాహన

నవీపేట: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితకంటి వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్యులు మాత్రలు అందజేశారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

దుండగులను శిక్షించాలి

ఆర్మూర్‌టౌన్: మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లోని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. సీపీఐ ఎంఎల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో శిథిలావస్థ ఇళ్లల్లో ఉన్న వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే షకీల్‌ను కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారీ కోరారు. మంగళవారం వారు బాధితుల ఇంటికి నిత్యావసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు మరమ్మతులు


మొరం వేసి మరమ్మతులు చేసిన ధర్మోరా రోడ్డు

సాక్షి ఎఫెక్ట్..

మాక్లూర్: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని కొన్ని గ్రామాల్లో బీటీ రోడ్లన్ని కొట్టుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో రోడ్ల దుస్థితిపై 'రోడ్లు ఛిద్రం.. మరమ్మతులకు దూరం' అనే శీర్షికన ఈ నెల 3న సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన అధికారులు మండలంలోని ధర్మోరా, గొట్టుముక్కుల, బొంకన్‌పల్లి బీటీ రోడ్ల మరమ్మతులను మంగళవారం నాటికి పూర్తి చేశారు. ఇంకా అమ్రాద్, మాణిక్‌భండార్ తదితర ప్రాంతాల్లో చేపట్టాల్సి ఉంది.

రైల్వే స్టేషన్ రోడ్డుపై కలెక్టర్ స్పందించాలి


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): ఇటీవల కురిసిన భారీ వర్షానికి కొట్టుకు పోయిన ఆర్మూర్ రైల్వే స్టేషన్ రోడ్డు పునరుద్ధరణ విషయంలో జిల్లా యంత్రాంగం ఇప్పటి వరకు స్పందించక పోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహ రెడ్డి ఆరోపించారు. 'సాక్షి' దినపత్రికంలో మంగళవారం ప్రచురితమైన 'రైల్వే స్టేషన్‌కు దారేది ?' కథనానికి బీజేపీ నాయకులు స్పందించి, రోడ్డును పరిశీలించారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. వెంటనే అధికారులు స్పందించి రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నాయకులు ద్యాగ ఉదయ్, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కార్యవర్గ సభ్యులు విజయానంద్, మీసాల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి


రుద్రూర్‌లో చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్యశివాజీ అన్నారు. ఆర్మూర్‌లో జీపీ కార్మికుల సమ్మెకు మంగళవారం బీడీ వర్కర్స్ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ నాయకులు కాజా బాయ్, చిట్టక్క సీఐటీయూ నాయకులు కుతాడి ఎల్లయ్య, బుజ్జి ,మన్నెమ్మ, విజయ, నీలా, రాధా తదితరులు పాల్గొన్నారు. రుద్రూర్‌లో జీపీ కార్మికులు సమ్మెలో భాగంగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అలాగే రుణాలు చెల్లించడానికి రెండు నెలల గడువు ఇవ్వాలని వారు ఐకేపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి



వర్ని: వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పీడీఎస్‌యూ నాయకులు వర్నిలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐకి అందజేశారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు రాము, చిన్న ,ఈశ్వర్, సందీప్, నరేష్, శ్రీకాంత్, నాని పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు విరాళం



మాక్లూర్: రాంచంద్రపల్లి గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి పైడి సుచరితరెడ్డి మంగళవారం వీడీసీ సభ్యులకు రూ: 51వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్‌లో గ్రామాల వారిగా శివాజీ విగ్రహాలను ప్రతిష్ఠించుకుని ఆయన స్ఫూర్తితో ముందుకు కదులుదామని అన్నారు. నాయకులు గంగోనే సంతోష్, సురేష్‌నాయక్, బీజేపీ ఓబీసీ ఆర్మూర్ నియోజక వర్గ కన్వీనర్ గంగోనే వినోద్, గిరీష్, మహేష్, హరీష్, వీడీసీ అధ్యక్షుడు సురేష్‌లు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ప్రారంభం



మోర్తాడ్: మోర్తాడ్‌లోని తక్కూరివాడలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఆర్మూర్ ఏసీపీ జగదీష్ చందర్ ఆయన ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సంఘం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అనిల్‌రెడ్డి, సర్పంచ్ భోగ ధరణి, సంఘం పెద్ద మనుషులు పాల్గొన్నారు.

పంటనష్టం వివరాలు నమోదు



వేల్పూర్: వేల్పూర్, కొత్తపల్లి, అంక్సాపూర్ గ్రామాల మధ్య ఇటీవల భారీ వరదలకు కొట్టుకు పోయిన పంటల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం నమోదు చేశారు. నష్టపోయిన పంటల వివరాల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఏఈవో నిఖిల్, వేల్పూర్ సర్పంచ్ రాధామోహన్, ఉపసర్పంచ్ పిట్లసత్యం, ఏఎంసీ డైరెక్టర్ మహేందర్, రాజ్‌పాల్, గడ్డం సంతు పాల్గొన్నారు.

సమాచారం..

మద్యం దుకాణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2023–25 సంవత్సరానికి 26 మద్యం దుకాణాలకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ స్టీవెన్‌సన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ పరిధిలో 26 మద్యం దుకాణాలకు 9 ఎస్సీ, ఎస్టీ, గౌడ్‌లకు కేటాయించగా మిగిత 17 దుకాణాలకు ఓపెన్ కేటగిరీ ఉన్నాయన్నారు. దరఖాస్తుదారులు రూ. 2 లక్షల డీడీ లేదా చలనా తీసి జిల్లా ప్రొహిబీషన్, ఎక్సైజ్ అధికారి, నిజామాబాద్ జిల్లా కార్యాలయం నందు దరఖాస్తు చేయాలన్నారు. ఇప్పటి వరకు 8 దరఖాస్తులు వచాయన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు ఫారంతో పాటు, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాన్ జిరాక్స్ కాపీలతో ఈనెల 18లోగా దరఖాస్తు చేయాలన్నారు.

పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల విక్రయం



బాల్కొండ: జాతీయ జెండాలను పోస్టాఫీస్‌లో విక్రయిస్తున్నట్లు అసిస్టెంట్ సూపర్ వైజర్ సురేఖ అన్నారు. మంగళవారం మెండోరా మండలం పోచంపాడ్‌లో ప్రాజెక్ట్‌పై ఆజాద్ అమృత్ మహోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా జెన్‌కో నుంచి జాతీయ జెండాలతో ప్రాజెక్ట్‌పైకి బైక్ ర్యాలీ నిర్వహించారు. 20''80 సైజ్ గల జాతీయ జెండాను 25 రూపాయలకు తెలిపారు. ఆన్‌లైన్‌లో www.epostoffice.gov.inలో అర్డర్ పెట్టి పొందవచ్చన్నారు.

12న రైతు ధర్నా

వేల్పూర్: వేల్పూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఈనెల 12న కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించనున్నట్లు కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందడంతో ధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం..



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ మండల నూతన కార్యవర్గాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి నియమించారు. ఉపాధ్యక్షులుగా శ్రీరాముల మురళి, గోపిడి లింగారెడ్డి, చేంగల అశోక్, కొమ్ముల రాజేందర్, వన్నెల రాజేశ్వర్, నేరేళ్ల రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా పుప్పాల నర్సయ్య, పడాల మల్లేష్, వెన్నెల దేవేందర్, చింతకుంట శ్రీను, సుంకెట శ్రీను, జంగం అశోక్, మండల శేఖర్, మెట్టు రాజగంగారాం, గంగరాజం తదితరులను నియమించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ, కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు తెలిపారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – మెగ్-2 (తెలుగు) – 11.10, 1.50, 4.30, 7.10, 9.50
- స్క్రీన్-2 – బ్రో (తెలుగు) – 10.50, 1.45, 4.40, 7.35, 10.30
- స్క్రీన్-3 – ఎల్‌జీఎం (తెలుగు) 11.50, 6.00, కృష్ణగాడు అంటే ఒక రేంజ్ (తెలుగు) 3.05, బ్రో (తెలుగు) 9.15
- స్క్రీన్-4 – బేబి (తెలుగు) – 12.35, 6.30, 10.00, మిస్టేక్ (తెలుగు) – 4.05.